క్లుప్తంగా

యువతిపై రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచిత ప్రవర్తన

గోకవరం: ఓ యువతిపై రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచితంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై స్థానికుల కథనం ప్రకారం.. జగ్గంపేటకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి గోకవరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన టీడీపీ నేతతో కలిసి లేఅవుట్ వేశారు. ఆ లేఅవుట్ వివరాలు తెలిపేందుకు స్థానికంగా ఓ యువతిని నియమించారు. రెండు రోజుల క్రితం సదరు యువతిపై జగ్గంపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచితంగా ప్రవర్తించడంతో ఆ యువతి భయంతో కేకలు వేసికుంటూ బయటకు వచ్చి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులతో చెప్పింది. దీంతో వ్యాపారికి దేహశుద్ధి చేసినట్టు సమాచారం. దీనిపై నియోజకవర్గంలోని ఓ ముఖ్య నాయకుడు స్థానిక గ్రామ నాయకుడితో కలిసి రాజీ కుదిర్చేందుకు పావులు కదపడంతో విషయం పెద్దది కాకుండా సద్దుమనిగినట్టు సమాచారం. ఈ విషయమై పోలీసులను వివరణ అడగ్గా తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

ఆరో రోజూ దొరకని మహిళ మృతదేహం

తాళ్లపూడి: పోలవరం మండలం పట్టిసీమకు చెందిన వింటి ఆదిలక్ష్మిని ఆటో డ్రైవర్ హత్య చేసి గోదావరిలో పడేసిన ఘటనలో ఆరో రోజూ గాలింపు కొనసాగించారు. తాడిపూడిలో హత్యకు గురైన మహిళ మృతదేహం కోసం గోదావరిలో గాలింపు చర్యలు వేగవంతం చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఎన్డీఆర్ఎఫ్ రిస్క్యూ టీం సిబ్బందికి తెలిపారు. ప్రక్కిలంకలో గోదావరి నది వద్ద పడవలు, బోట్లపై రిస్క్యూ టీం గాలింపు నిర్వహించారు. ఎస్సై టి.రామకృష్ణ, ఎంపీడీఓ అమ్మిరాజు పరిశీలించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు కేదార్‌నాథ్



కేదార్‌నాథ్‌ను అభినందిస్తున్న పీడీ సందీప్

ముమ్మిడివరం: ఇటీవల ఐ.పోలవరం మండలం జి.వేమవరం హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ముమ్మిడివరం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జె.కేదార్‌నాథ్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగినట్లు పీడీ కోన సందీప్ తెలిపారు. ఆ విద్యార్థిని హెచ్ఎం బి.హనుమంతరావు తదితరులు అభినందించారు.

యువకుడి అదృశ్యంపై కేసు



సూర్యప్రదీప్

నిడదవోలు రూరల్: ఓ యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై ఎల్. బాలాజీ సుందరరావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. పందలపర్రు గ్రామానికి చెందిన కాలా బత్తుల సూర్యప్రకాష్ కుమారుడు సూర్యప్రదీప్ వేలివెన్నులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. శనివారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వచ్చిన సూర్యప్రదీప్ భోజనం చేసి రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్లాడు. స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద ఎటువంటి ఆచూకీ దొరకపోవడంతో తండ్రి సూర్యప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు. యువకుడి ఆచూకీ తెలిస్తే 94407 96661 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ప్రదీప్ తల్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా సుజాత పనిచేశారు.

మాటల్లేని మమకారం..



- మూగజీవాలతో పెనవేసుకున్న అనుబంధం
- ఉమ్మడి జిల్లాలో అనేకమంది జంతు సంరక్షకులు
- నేడు ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం

మాటలు రావు.. కానీ ఎన్నో భావాలు పలికిస్తాయి. స్వార్థం ఉండదు.. స్వచ్ఛమైన ప్రేమను చూపుతుంటాయి. అలాంటి మూగజీవాలు మనిషి జీవితంతో పెనవేసుకుంటున్నాయి. వాటి మౌనంలో మనసు విప్పి పరికిస్తే ఎంతో విలువైన ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను తనివితీరా ఆస్వాదించొచ్చు. వైజ్ఞానిక జీవితాన్ని గడుపుతున్నామని చెప్పకొంటున్న మనిషి మూగజీవాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. నిర్లక్ష్యంతోనో, అజాగ్రత్తతోనో వాటికి నష్టం కలిగించకూడదు. ఆధునిక పద్ధతుల పట్ల అవగాహన పెంచుకుని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉంది. అలాంటి మూగజీవాలను ప్రేమగా సాకుతూ, సంరక్షిస్తున్న వారెందరో.. కడుపున పుట్టకపోయినా, కన్నబిడ్డలా చూసుకుంటున్న జంతు ప్రేమికులెందరో.. నేడు ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా జంతు ప్రేమికుల హృదయ స్పందన ఇలా.. కపిలేశ్వరపురం

నడవడిక ఆశ్చర్యం కలిగిస్తోంది!



అమలాపురం రాజుగోపాల్ చేతిలో సౌందర్య

అమలాపురం పట్టణానికి చెందిన బూరా రాజుగోపాల్ వద్ద ఏడేళ్ల వయసున్న తాబేలు ఉంది. 2019లో ఆయన స్నేహితుడి ద్వారా విశాఖపట్నం నుంచి రెండు సెమీ ఆక్వా టర్టిల్స్ తెచ్చుకున్నాడు. తొలి రోజుల్లో వాటికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ, ప్రేమగా చూసుకున్నారు. వాతావరణ పరిస్థితుల్లో ఒక తాబేలు చనిపోయింది. రెండో తాబేలు పట్ల మమకారం మరింత పెరిగింది. దానికి సౌందర్య అని పేరుపెట్టుకుని కంటికి రెప్పలా చూసుకుంటూ వస్తున్నారు. ఏమాత్రం మాటలాడలేని తాబేలు నడవడిక ఆశ్చర్యం కలిగిస్తుందని, సమయానికి నిద్ర లేస్తుందని ఆయన అంటున్నారు. రాత్రివేళ తమ వద్దనే నిద్రపోతుందని చెబుతున్నారు. మూగజీవాలకు మనిషిలానే హృదయ స్పందనలు ఉంటాయని అర్థమైందని రాజుగోపాల్ చెబుతున్నారు.

స్వామి సన్నిధిలో గజలక్ష్మి..



ద్వారకాతిరుమలలో శ్రీవారి వాహనం ముందు వెళ్తున్న గజలక్ష్మి (ఫైల్)

ద్వారకాతిరుమల: స్థానిక చినవెంకన్న దేవస్థానంలో ఈ ఏనుగు పేరు గజలక్ష్మి. వయసు 54 ఏళ్లు. 2004 మార్చిలో దాత శరణాల మాలతీరాణి చినవెంకన్నకు బహుమతిగా అందించారు. అప్పటి నుంచి ఈ క్షేత్రమే ఇల్లుగా, స్వామివారి సేవే జీవితంగా ఉంటోంది. బ్రహ్మోత్సవాలు, ధనుర్మాసం, ఇతర పర్వదినాల్లో, గ్రామోత్సవాల్లో స్వామివారి సేవలో పాల్గొంటుంది. ఇలా ద్వారకాతిరుమలతో 22 ఏళ్ల అనుబంధం ఏర్పడింది. హిందీతో పాటు తెలుగు కూడా కొంతవరకు అర్థం చేసుకుంటోంది. ఏనుగయినా కప్పలంటే భయపడుతుంది. గుర్రాలు, కుక్కలు, ఇతర జంతువులను చూస్తే కంగారుపడుతుంది. అన్నింటి కంటే ఖాకీ రంగు దుస్తులంటే అసలు పడదు. మావటులు మినహా ఎవరైనా అలాంటి దుస్తులతో వస్తే కోపగిస్తుంది. 18 ఏళ్ల క్రితం ఆలయం వద్ద ఓ చిన్నారి తన కాళ్ల మధ్యకు వచ్చినా.. ఎలాంటి హాని చేయకుండా కాలితో పక్కకు నెట్టేయడంతో అప్పుడు భక్తులంతా అభినందించారు. గజలక్ష్మి సంరక్షణకు ముగ్గురు మావటులు ఉన్నారు. ఆరోగ్యం, ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంటారు. రోజుకి 500 కిలోల శాఖాహారం తీసుకుంటుంది. గరిక, చెరకు, బెల్లం, క్యారెట్లు, దోసకాయలు, కొబ్బరి మట్టలు, రావి ఆకులు ఇష్టంగా తింటుంది. ఇలా ఆహారం కోసం దేవస్థానం నెలకు రూ. 30 వేలకు పైగా ఖర్చు చేస్తోంది. రోజుకు 150 లీటర్లకు పైగా నీరు తాగుతుంది. రోజూ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు కొండపై ఆరు కిలోమీటర్లు వాకింగ్ చేస్తుంది.

జర్మనీ ప్రయాణం వాయిదా వేసుకుని..

సండే స్పెషల్



కపిలేశ్వరపురంలో గొడవర్తి రామకృష్ణ, నాగలక్ష్మితో సిల్కీ

కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన గొడవర్తి రామకృష్ణ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి. ఆయనకు కుక్కలపై మమకారం ఎక్కువ. మరీ ముఖ్యంగా ఆయన వద్ద ఉన్న నాలుగేళ్ల సిల్కీ పేరుతో పిలుచుకునే పొమరేయన్ కుక్క అంటే ఎంతో ప్రేమ. రాజమహేంద్రవరంలోని బంధువుల ఇంటి నుంచి మూడు నెలల వయసులో ఉండగా, కపిలేశ్వరపురం తీసుకొచ్చారు. సిల్కీతో అనుబంధం అంతా ఇంతా కాదని రామకృష్ణ, నాగలక్ష్మి దంపతులు అంటున్నారు. వారి కుమారుడు జర్మనీలో ఉంటున్నారు. అక్కడికెళ్లి చూసొద్దామని పలుమార్లు అనుకున్నా, ఆ కుక్కను వదిలి వెళ్లలేక తరచూ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. సిల్కీ తమ మాటలన్నింటికీ స్పందిస్తూ చెప్పినట్టు చేసేస్తుందని ఆ దంపతులు సంబరంగా చెబుతున్నారు.

నోట్ చేసుకునేలా..

అమలాపురం టౌన్: ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా అమలాపురానికి చెందిన కరెన్సీ నోట్ల సేకరణకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ గత ఏడాదిలో పలు దేశాల జంతు చిత్రాలతో ముద్రితమైన కరెన్సీ నోట్లను సేకరించారు. స్థానిక భూపయ్య అగ్రహారంలోని తన ఇంటి వద్ద శనివారం ఆయన ప్రదర్శించారు. నమీబియా, అర్కిటిక్, అంటార్కిటిక్ టెరిటోరీస్, మొజాంబిక్, నేపాల్ తదితర దేశాలు జంతు చిత్రాలతో ముద్రించిన కరెన్సీ నోట్లు ఆయన సేకరణలో ఉన్నాయి. 'ప్రపంచాన్ని వాటి కళ్లతో చూడండి' అనే థీమ్‌తో ఈ ఏడాది జంతు దినోత్సవాన్ని జరుపుకొంటున్నారని కృష్ణకామేశ్ తెలిపారు..



ఖడ్గ మృగం చిత్రాలతో ఉన్న మొజాంబిక్ దేశం 20 మెటికైస్ నోటు, నమీబియా దేశం 30 డాలర్ల నోటు



జింక చిత్రాలతో ముద్రించిన మొజాంబిక్, నేపాల్, కోస్టారికా దేశాల కరెన్సీ నోట్లు

ప్రేమగా చూసుకుంటూ..



పడమర ఖండ్రికలో నల్ల శ్రీను సంరక్షణలో ఆవుదూడ

కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రిక గ్రామానికి చెందిన వంగా నల్ల శ్రీను వద్ద రెండేళ్ల మూడు నెలల వయసున్న సైబాల్ జెర్సీ ఆవు ఉంది. గ్రామంలోని ఇనుప వంతెన సమీపంలో ఓ పాడి రైతు సంరక్షణలోని ఆవు పవువుల పాక దగ్గం కావడంతో కొనఊపిరితో ఉండగా, వైద్యుడు ఆ ఆవు కడుపులోని దూడను నైపుణ్యంతో బయటకు తీశారు. తల్లి ఆవు చనిపోయిన బాధలో పాడిరైతు దూడను చూడలేనంటూ మరెవరైనా సంరక్షించండని కోరాడు. అలా నల్ల శ్రీను సైబాల్ జెర్సీ ఆవును పెంచుతూ వచ్చారు. అనేక మంది అమ్మమంటూ కోరినా, తల్లి లేని దూడను తానే జాగ్రత్తగా చూసుకుంటానని నల్ల శ్రీను చెబుతున్నారు.

దాడి ఘటనలో వాసిరెడ్డి బాబీ, అనుచరుల అరెస్ట్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య కుమారుడు వెంకట రామదాసు, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసిన మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు తనయుడు వాసిరెడ్డి బాబీని, అతడి అనుచరులు మరో ఐదుగురిని ప్రకాశం నగర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గత నెల 30న మోడల్ కాలనీలోని పల్లవి ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్న వెంకట రామదాసు, అతడి కుటుంబంతో పాటు, గుమస్తా గుత్తేటి రాజులపై వాసిరెడ్డి బాబీ, అతడి అనుచరులు దాడి చేశారు. దీంతో బాబీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పోలీసులు నమోదు చేశారు. అలాగే అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ చెరుకుచర్ల అప్పారావు చేగొండి వెంకట రామదాసు, అతని కుమారుడు హరి సిద్ధార్థలపై ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఇరుపక్షాలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, వెంకట రామదాసు, అతడి కుటుంబంపై దాడి చేసిన వాసిరెడ్డి బాబీని అరెస్ట్ చేయాలంటూ కాపు సంఘం నేతలు ఈ నెల 1న ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. అయితే ఇరు వర్గాలను కేసుల నుంచి ఉపసంహరించుకోవాలని పెద్దలు ప్రయత్నించారు. ఫలితం కనిపించలేదు. ఇదిలా ఉండగా..పోలీసులు వాసిరెడ్డి బాబీ, అతడి అనుచరులు పోలవరకు జగదీష్, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, తేజమణికంఠ, మేడిచర్ల వినయ్, ఎమ్.శివరామకృష్ణతో పాటు చేగొండి వెంకటరామదాసు, అతడి కుమారుడు హరి సిద్ధార్థను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

మృతదేహం కోసం గాలింపు

అమలాపురం టౌన్/అల్లవరం: గోడిలంక శ్మశానం వద్ద హత్య చేసి, ధవళేశ్వరం వద్ద గోదావరిలో అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన దొంగ నోట్ల వ్యాపారి కర్రి వరప్రకాశరావు మృతదేహాన్ని పడేశారు. అతని మృతదేహం కోసం పోలీసులు ఎంత గాలించినా, ప్రయోజనం లేకుండా పోతోంది. గోదావరి పాయల్లో మృతదేహం కోసం పోలీసులు ఇంకా వెతుకుతూనే ఉన్నారు. గత నెల 18వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత వర ప్రకాశరావును హత్య చేసి, గోదావరిలో పడేసి రెండు వారాలు దాటింది. గత నెల 22, 23 తేదీల్లో కురిసిన వర్షాలకు మృతదేహం సముద్రంలోకి కొట్టుకుపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లేకుంటే మృతదేహం బాగా కుళ్లిపోవడంతో చేపలు తినేసి ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

టీవీ చూడడానికి వచ్చి.. హత్యాయత్నానికి ఒడిగట్టి

బంగారం కోసం ఎదురింటి కుర్రాళ్ల నిర్వాకం

అనపర్తి: ఎదురింటి పిల్లలు టీవీ చూడడానికి వచ్చి మహిళపై హత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన బిక్కవోలు మండలం అరికరేవులలో శుక్రవారం జరిగింది. శనివారం బిక్కవోలు ఎస్సై వి.రవిచంద్రకుమార్ వివరాల ప్రకారం.. అరికరేవులకు చెందిన కొర్ల పద్మ (56) భర్త ఇటీవల మరణించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహమై అత్తారిళ్లకు వెళ్లిపోయారు. దీంతో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. ఆమెకు పొరుగు ఇంట్లో ఉండే ఇద్దరు, వెనుక ఇంట్లోని ఓ యువకుడు చేదోడుగా ఉంటున్నారు. ఆ ముగ్గురు శుక్రవారం పద్మ ఇంట్లోకి వచ్చి సాయంత్రం 4.30 గంటల వరకు టీవీ చూశారు. పద్మ కాసేపు నిద్రిస్తానని, మీరు వెళ్లండి టీవీ ఆఫ్ చేస్తున్నానని చెప్పి ఆమె మంచంపై పడుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు యువకులు ఆమె కాళ్లు పట్టుకోగా, మరో యువకుడు దిండుతో ముఖంపై నొక్కి పెట్టి ఊపిరాడకుండా చేశారు. ఆమె మెడలో గొలుసు, చేతికి ఉన్న బంగారు గాజులు లాగేయడానికి ప్రయత్నించారు. ఆమె కేకలు వేయగా, చుట్టుపక్కల వారు రావడం చూసి కంగారుగా ఆ ముగ్గురు పారిపోయారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

గంజాయి.. ఆగదోయి

- కొనసాగుతున్న అక్రమ రవాణా
- రోజుకోచోట పట్టుబడుతున్న వైనం



రాజోలులో గంజాయి కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ సురేష్‌బాబు

రాజోలు: గంజాయి అక్రమ రవాణా ఆగడం లేదు.. రోజుకోచోట పట్టుబడడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వం, పోలీసులు మాత్రం గంజాయి రవాణాను ఎక్కడికక్కడే అరికట్టామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. రోజూ ఏదొకచోట గంజాయి కేసులు నమోదు కావడం ఇందుకు ఉదాహరణ. శుక్రవారం పోలవరం జిల్లా అడ్డతీగల మండలం వేటమామిడి వద్ద 30 కిలోలు, గుర్తేడు మండలం డొంకరాయి వద్ద 4 కిలోల గంజాయి పట్టుబడింది. తాజాగా ఈ విక్రయాలు కోనసీమ జిల్లాను తాకాయి. ఆ వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మైథూల్ లష్కర్‌తో పాటు తాటిపాకకు చెందిన కనపాల పవన్‌తేజ, బళ్ల ఉదయ్, దిగుమర్తి కల్యాణ్‌తేజలు గంజాయి విక్రయిస్తున్నట్టు రాజోలు సర్కిల్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఎస్సై మల్లికార్జునరెడ్డి నిఘా ఉంచి, ఆ నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 100 గ్రాముల గంజాయి, గంజాయి పీల్చేందుకు వినియోగించే సిగరెట్ బడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం రాజోలు సర్కిల్ కార్యాలయంలో సీఐ సురేష్‌బాబు, ఎస్సై మల్లికార్జునరెడ్డి వివరాలు వెల్లడించారు. గంజాయి విక్రయించినా, తాగినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. అరెస్ట్ చేసిన నలుగురిని రాజోలు కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-530003. ఫోన్ : 0891-2739126, మొబైల్ : 96669 09050, ఇ-మెయిల్: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు: పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం. 97045 57261

Appendix - IV - A [See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీతలు : 1) శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ కె. సుధీర్ కుమార్, తండ్రి : డి. భాస్కరరావు, ఎస్ సి పేట, పెదగూడెం, గోపాలపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534316. మరొక చిరునామా : డి నెం.9-9/2డి, బి సి కాలనీ, కుకునూరు, తాళ్లపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534341. 2) శ్రీ కాటూరి సుధీర్ కుమార్, A.E. APEPDCL, తండ్రి : శ్రీ జాన్ సుందర్ రావు, హెచ్. నెం.11-4-3, శ్రీనివాసపురం, కొవ్వూరు-533016. మరొక చిరునామా: డి నెం.9-9/2డి, బి సి కాలనీ, కుకునూరు, తాళ్లపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534341 వారు డిమాండ్ నోటీసు ప్రకారం తేది.17.04.2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.55,75,744/- (అక్షరాల యాభై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.27.09.2026 నాటికి రూ.73,74,195/- (అక్షరాల డెబ్బై మూడు లక్షల డెబ్బై నాలుగు వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.28.09.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" తేది.21-10-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం: 21-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ సుధీర్ కుమార్, తండ్రి : దిరిసితోము భాస్కర రావు గారు తనఖా ఉంచబడిన స్థిరాస్తి, వేగేశ్వరపురం ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిష్టర్ అయిన సేల్ డీడ్ నెం.2286/2016, తేది.11.08.2016 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం గ్రామ పంచాయితీ, గ్రామం & మండలం, తమిళనాడు చిప్స్ ఫ్యాక్టరీ దగ్గర, సమీప డి నెం.1-100, ఆర్ ఎస్ నెం.459/1సి నందు విస్తీర్ణం 484 చ॥గ॥లు స్థలంలోని క్రింది అంతస్తు (లివింగ్ & పార్కింగ్), 1వ & 2వ అంతస్తులు గల రెసిడెన్షియల్ భవనం యావత్తు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : రాజ వీధి - 80 లింకులు, పడమర : లేన్ - 80 లింకులు, ఉత్తరం : కె. దమయంతి గారి స్థలం - 126 లింకులు, దక్షిణం : కె. నాగమణి గారి స్థలం - 126 లింకులు. వాస్తవంగా హద్దులు : తూర్పు : రాజ వీధి - 52' 8", పడమర : లేన్ - 52' 8", ఉత్తరం : కేతిరెడ్డి దమయంతి గారి స్థలం - 83' 1", దక్షిణం : కర్రి నాగమణి గారి స్థలం - 83' 1".	రూ. 68,00,000/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 6,80,000/- (అక్షరాల ఆరు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)	05-10-2026 నుండి 20-10-2026 వరకు ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 04 గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (అంధూటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్ కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యత వహించరు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి. వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID: support.baanknet@psballiance.com ను లేదా CM/Case Lead Officer Mob.No. 97045 57261 & City Case Officer Mob. No. 96669 09050 వారిని సంప్రదించవచ్చును.

ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ - 2002లోని రూల్ 8(6) ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తము పై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది: 28.09.2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ ఓపెన్ టెన్త్ ఇంటర్ వన్ సిట్టింగ్, పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, MCA ఆంధ్రా యూనివర్సిటీ అన్ని పరీక్షలు మా కాకతీయ విద్యా సంస్థలు, కాకినాడ దగ్గరలోని గొల్లపాలెంలో జరుగును. 100% పాస్‌గ్యారెంటీ. మా ఆఫీసులు : కాకినాడ, రాజమండ్రి, రావులపాలెం. ఫోన్ : 98495 82043, 99494 82757 [V-3020]

Real Estate

FLAT FOR SALE

■ రాజమండ్రి GSL మెడికల్ కాలేజి ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగానున్న రాయల్ ప్లాజా అపార్ట్మెంట్‌లో 2BHK ఫ్లాట్స్, 1030 sft అమ్మకానికి కలవు. సంప్ర : 9966356555. [C-1341384]

HOUSE FOR SALE

■ రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలో, MIG-418, 277 చ.గ లలో ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు, నో మీడియేటర్స్ ✆ 9676076555. [C-1340815]

LAND FOR SALE

■ వేగాయమ్మపేటలో (ద్రాక్షారామ దగ్గర) 63 సెంట్ల వ్యవసాయ భూమి రూ.25.20 లక్షలకు అమ్మకమునకు కలదు. Contact : 7498796141. [HA-09387]

SITE FOR SALE

■ రాజమండ్రి మల్లయ్యపేట 40 Feet మెయిన్ రోడ్డులో వ్యాపారం / బిజినెస్‌కు అనుకూలంగా ఉత్తర ముఖం 177 చదరపు గజాలు స్థలము అమ్మబడును. ✆ : 94404 02307 [R-1658]

PLOT FOR SALE

■ రాజమండ్రి హుకుంపేటలో 213 గజాల DTCP PLOT urgent gaa అమ్మకానికి కలదు WEST, SOUTH కార్నర్ ప్లాట్ 40 అడుగుల రోడ్డు. ✆ 8688821846. [C-1341395]

TO-LET

■ RJY టి నగర్ జోడుగుళ్ళు (శివాలయం) వీధిలో 1BHK ఫ్లాట్ 2nd Floor East Facing అద్దెకు బ్యాచిలర్స్‌కు ఇవ్వబడును. ✆ 9849212683, 0883- 2426164. [C-1341399]

Wanted

■ నాని(ఆయా) USAలో 5నెలల చిన్న పాపను చూసుకొంటూ వంట చేయుటకు USA "VISA" కలిగివున్న 45-60 సం.ల వయస్సు మహిళ కావలెను.సంప్ర:(11am-9pm) 8019188715 [H-805655]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 20K. Ph: 8977639662, 8977639663 [SCA26014156]

■ వృద్ధులను, మంచాన ఉన్నవారిని చూసుకొనుటకు ఆయలు, కేర్ టేకర్స్, నర్సులు, విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర హోమ్ కేర్ సర్వీసెస్ ఆఫీస్ నందు కావలెను ✆ 9160835559 / 9701857559 [B-327]

■ వృద్ధులను, మంచాన ఉన్నవారిని చూసుకొనుటకు ఆయలు, కేర్ టేకర్స్, నర్సులు, విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర హోమ్ కేర్ సర్వీసెస్ ఆఫీస్ నందు కావలెను ✆ 9160835559 / 9701857559 [B-315]

■ ప్రముఖ హిందుస్థాన్ సోలార్ కంపెనీ రాజమండ్రిలో పనిచేయుటకు MALE, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Q : డిగ్రీ, శాలరీ : 15K + ఇన్సెంటివ్ ✆ 95021 07544 [B-376]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-

అదనపు లైనుకు రూ. : 90/-

GST 5% Extra

రీజనల్ సెంటర్లు :

రాజమండ్రి : 99516 02906, రాజమండ్రి రూరల్, రాజానగరం : 90101 20345

అనపర్తి, మండపేట : 99516 02941 రామచంద్రపురం : 99516 02936

కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం : 98499 62678

తుని, జగ్గంపేట : 90109 67896, అమలాపురం : 97053 47414

రాజోలు , పి.గన్నవరం : 97053 46456

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010